మార్కండేయ ఆలయంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి కొడుకు కోడలుకు ఘన సన్మానం



9లో



# ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరగాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 24: ఈ నెల 25 నుంచే జరగబోయే ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుంచి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడు తూ ఈ నెల 25 వ తేదీ ఉదయం 9 నుంచి మధ్యనశీ 12 గంటల వరకు జరిగే ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరగాలని, ఈ సంవత్సరం : ఇంటర్ మొదటి సంవత్సరం లో 6309, రెండవ సం; 6025 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నార న్నారు. జిల్లా వ్యాప్తంగా 28 కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి ఇంటర్ బోర్డు నుంచి పర్యవేక్షణ జరుగు తుందన్నారు.

ఏలాంటి పేపర్ లీకేజీ లేకుండా, విద్యార్థులు కింద కూర్చొని పరీక్షలు రాయకుండా, మాల్ ప్రాక్టీస్కు అవకాశం లేకుండా, పరీక్ష అనంతరం పరీక్ష పేపర్లను పోలీస్ ఎస్కార్ట్ వాహనంతో జాగ్రత్తగా పోస్టల్ డిపార్ట్మెంట్ కు తరలించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల హాల్ టికెట్ల మీద క్యూఆర్ కోడ్ ఉపయోగిం చుకుని పరీక్షా కేంద్రాల అడ్రస్ ను సునాయాసంగా తెలుసుకోవచ్చు అన్నారు. పరీక్షా కేంద్రాల్లో ప్రతి హాలులో త్రాగునీరు, విద్యుత్ సరఫరా, గోడ గడియారం తప్పనిసరిగా ఉండాలన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, మెడికల్ కిట్టు, అత్యవసర మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలనీ సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని తెలిపారు. టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ నగేష్, ఇంటర్ విద్యాధికారి మాధవి, ఇంటర్ పరీక్షల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





2లో





# ప్రజలకు చేరువగా మండలంలో ప్రజావాణి



## మాజీ మంత్రి హరీష్ రావుకు బసవ డైరీ2026 అందజేసిన వీరసేవ లింగాయత్ సమాజం సభ్యులు...

సదాశివపేట ఫిబ్రవరి 23 ప్రజాజ్యోతి:
తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ తన్నీరు హరీష్ రావుని మరియు సంగారెడ్డి శాసనసభ్యులు శ్రీ చింతా ప్రభాకర్ ను సోమవారం వారి నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి విశ్వ లింగాయత్ ట్రస్ట్ అధినేత శివ శ్రీ పాసారం శ్రీనివాస్ ముదిరిచ్చిన బసవ డైరీ 2026 ని వీరశైవ లింగాయత్ సమాజ సభ్యులుఅందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సదాశివపేట మాజీ మున్సిపల్ చైర్మన్ శివరాజ్ పాటిల్, సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజా పెద్దలు శ్రీ చీల మల్లన్న, గౌరవ సలహాదారులు అన్మిశెట్టి జయప్రకాష్ పాల్గొన్నారు.

2026 బసవ డైరీ ని మాజీ మంత్రి హరీష్ రావుకు అందజేసిన వీరశైవ లింగాయత్ సలహాదారుడు జయప్రకాష్.

## టిఆర్ఎస్ కౌన్సిలర్లను సన్మానించిన మాజీ మంత్రి హరీష్ రావు



సదాశివపేట ఫిబ్రవరి 23 ప్రజాజ్యోతి: సదాశివపేట పట్టణంలో గెలుపొందిన కౌన్సిలర్లను మాజీ మంత్రి హరీష్ రావు హైదరాబాద్ లోని ఆయన నివాస గృహంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తో కలిసి వెళ్లి కలిసిన . 1 వార్డు కౌన్సిలర్ వార్డు.ఫణి కృష్ణ 4 వార్డ్.నసీర్ 6 వార్డు నాగుల మానెమ్మ. 8వార్డ్ కొత్త గొల్ల సోమశేఖర్.10 కార్డు సాతాని శ్రీశైలం.13 వార్డు ఎర్ర విశాల నాగరాజ్ గౌడ్. 24 వ వార్డు శబ్నం కలీం పటేల్. 26వ వార్డు అపర్ణ శివరాజ్ పాటిల్. లను శాలువా పూలదండలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారుతూ వచ్చే రెండేళ్లలో మన బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వార్డు అభివృద్ధికి కష్టపడి పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న. కోడూరు అంజయ్య. .బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ .మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్. నాగుల విజయ్,కుమార్, ఆకుల శివకుమార్. దిద్దిగే నాగేష్. నాగరాజు, చంద్రకాంత్, బోయినీ జగదీశ్వర్ తదితర పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఆరో వార్డ్ కౌన్సిలర్ నాగుల మానెమ్మ ను సన్మానించిన హరీష్ రావు. 13వ వార్డు కౌన్సిలర్ విశాల నాగరాజును సన్మానించిన హరీష్ రావు.



# ప్రజలకు చేరువగా మండలంలో ప్రజావాణి

## ప్రజావాణి బలోపేతం కోసం నోడల్ అధికారినీ నియమి స్తాం

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

## నిజాంపేట్ మండల కేంద్రంలో....దరఖాస్తులు స్వీకరణ

## తహసీల్దార్ కార్యాలయం కు స్థల పరిశీలన

మెదక్ నిజాంపేట్ (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 23: ప్రజల దూర భారాన్ని, ప్రజల సమయాన్ని తగ్గించడం కోసమే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.సోమవారం నిజాంపేట్ మండలంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడు తూ.. మండల కేంద్రాల్లో ప్రజావాణిని మరింత బలోపేతం చేస్తామని, ప్రజలదూర భారాన్ని, ప్రయాణ బత్యాల్ని, సమయాభావాన్ని తగ్గించడం కోసమే ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల ప్రజావాణి బలోపేతానికి నోడల్ అధికారి నీ నియమిస్తాం అన్నారు. నిజాంపేట ప్రజావాణిలో ప్రజల నుండి వివిధ సమస్యలపై...దరఖాస్తుల స్వీకరించినట్లు తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని సమస్యలు పరిష్కరించి, పరిష్కారం కాని వాటిని రాత పూర్వకంగా ఫిర్యాదు దారులకు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు.

భూ సమస్యలన్నీ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కోర్టు పరిధిలో, పోలీసు పరిధిలో ఉన్న వాటిని సంబంధిత శాఖలకు పంపించాలన్నారు.వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ చేసి, వారం రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు.

ప్రజలు జిల్లా కార్యాలయాల చుట్టూ తీరవలసిన అవసరం లేకుండా మండల స్థాయిలోనే వారి సమస్యలకు పరిష్కారం దొరికేలా నేటి నిజాంపేట్ ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్య అధికంగా ఉన్నందువల్ల వాటిని పరిష్కరిస్తామని పరిష్కరించని వాటిని రాతపూర్వక సమాధానం అందిస్తారని పేర్కొన్నారు.

ప్రతి సోమవారం మండల స్థాయిలో ఉన్న అధికారులం దరూ అది తూచా తప్పకుండా ప్రజావాణి కార్యక్రమంలో హాజర అవ్వాలని ఆదేశించారు. అనంతర తహసిల్దార్ కార్యాలయానికి స్థల పరిశీలన చేశారు. స్థలం లో తహసిల్దార్ కార్యాలయం అని బోర్డు ఏర్పాటు చేయాలని, స్థలాన్ని ఆక్రమణకు గురి కాకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ శ్రీనీవాస్, ఎంపీడీవో రాజా రెడ్డి, మండల స్థాయి అధికారులు, రెవిన్యూ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



## టికెట్ తీసుకొని ఓడిపోయి పదవుల కోసం ఆరాటం

రామాయంపేట ప్రజా జ్యోతి ఫిబ్రవరి 23,,, రామాయంపేట మున్సిపాలిటీలో ఎన్నికలు కౌన్సిలర్ గా చైర్మన్ పదవులు ముగిసిన తర్వాత ప్రభుత్వము ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఇచ్చే నామినేటెడ్ పదవుల కోసం ఆశావాహులు మళ్లీ పైరవీలు చేస్తున్నారు. పార్టీ నిబంధన ప్రకారం మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ టికెట్ కేటాయించి మరికొందరు తాము పట్టు పట్టి గెలుస్తామని పోటీలో నిలబడి గెలవకపోవడంతో పార్టీకి ఎక్కడ మెజార్టీ రాకుండా హంగ్ ఏర్పడుతుందా అన్నట్టుగా ఫలితాలు వస్తున్నంత సేపు గందరగోళ పరిస్థితుల్లో అధికార నాయకులు కొట్టుమిట్టాలాడారు. రామాయంపేట చైర్మన్ అభ్యర్థి గజవాడ నాగరాజు మరియు ఎమ్మెల్యే తండ్రి తనయుల ప్రచారం నమ్మకాలతో రామాయంపేట కాంగ్రెస్ పార్టీకి ఏకగ్రీవ మెజార్టీని కట్టబెట్టింది. ఎట్టకేలకు పది సంవత్సరాల తర్వాత పార్టీకి స్థానికంగా అధికారం మరియు అవకాశాలు అంది వచ్చాయి. అలాగే బాధ్యతలు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడానికి కూడా ఎంతో శ్రమించవలసి ఉంటుందని పార్టీ నాయకులు అంటున్నారు ఇది ఇలా ఉండగా అధినాయకత్వం రెబల్ లేకుండా ఇద్దరు అభ్యర్థులను అంతకన్నా ఎక్కువ ఉన్న అభ్యర్థులను పిలిపించి మాట్లాడి ఒప్పించి పోటీలకు నిలబెట్టిన నాలుగు చోట్ల కాంగ్రెస్ పార్టీ పరాజయం పాలైంది. ఓడిపోయిన అభ్యర్థుల కొందరు మళ్లీ లైన్ లో నిలబడి తమకు నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని చేస్తున్నట్టు విశ్వాస వర్గాల సమాచారం. ఇలా అయితే అన్ని కోల్పోయి పార్టీకి నష్టం కలిగించకుండా సేవలందించిన తమ కు ఏం లాభమని అధిష్టాన వర్గం చెప్పినట్టు విన్న నాయకులు వాపోతున్నారు.

## గ్రామపంచాయతీ వార్డు మెంబర్లకు శిక్షణ



కొడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 23 రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామపంచాయతీ వార్డు మెంబర్లకు శిక్షణ తరగతులను సోమవారం రోజున ఎంపీడీవో శ్రీనివాస్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ సోమవారం నుండి శుక్రవారం వరకు జరిగే శిక్షణ తరగతులకు ప్రతి ఒక్కరు హాజరు కావాలన్నారు ఈ అవకాశాన్ని వార్డు మెంబర్ లందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు శిక్షణా తరగతుల అనంతరం వార్డ్ మెంబర్లకు సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీనివాస తెలిపారు ఫస్ట్ ఫేస్ లో బుజరంపేట దేవులపల్లి దేవుల తండా ధర్మసాగర్ ధర్మసాగర్ గేట్ తాండ హరిచంద్ర తాండ జాజితాండ కంచనపల్లి కన్నారం కొత్తచెరువు తాండ కొట్టాల కొడిపల్లి గ్రామపంచాయతీల వార్డు మెంబర్లకు శిక్షణ తరగతులు జరుగుతాయని తెలిపారు కార్యక్రమంలో టి ఓ టి లు రాజు కృష్ణ ప్రవీణ్ రెడ్డి అంజయ్య రామారావు వివిధ గ్రామాల నుండి వచ్చిన వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

# రైతు ముంగిట శాస్త్రీయ సాగు.. సేంద్రీయంతోనే లాభం





## 'రైతు వేదికల్లో' రైతులకు అవగాహన సదస్సులు

నర్సాపూర్ ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) రైతులు సంప్రదాయ పద్ధతులకు స్వస్తి చెప్పి, ఆధునిక సాంకేతికతతో కూడిన శాస్త్రీయ సాగు విధానాలను అవలంబించాలని వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 'వరిలో సమగ్ర యాజమాన్యం – సన్న రకాలపై అవగాహన' మరియు ఆవంచ గ్రామంలోని రైతు వేదికలో సేంద్రీయ వ్యవసాయం – పెట్టుబడి తగ్గింపు' అంశాలపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, 'ఆత్మ' సౌజన్యంతో సహచర అభ్యాసం శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఆర్ఎస్ శాస్త్రవేత్త డా.సతీష్ మాట్లాడుతూ.. వరి సాగులో రైతులు అవసరానికి మించి రసాయన ఎరువులు, ముఖ్యంగా యూరియాను వాడటం వల్ల సాగు ఖర్చు పెరగడమే కాకుండా భూసారం దెబ్బతింటుందని స్పష్ట చేశారు. సన్న రకాల సాగులో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను వివరిస్తూ, సేంద్రీయ ఎరువుల వాడకం ద్వారా పర్యావరణాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు.

## వ్యవసాయం లాభసాటి కావాలి: ఏఓ దీపిక

వ్యవసాయంలో కొత్త సాంకేతిక పద్ధతులను అందిపుచ్చుకోవాలని మండల వ్యవసాయాధికారిని దీపికా కోరారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ రాబడిని సాధించేలా సేంద్రీయ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని, తద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమాల్లో నర్సాపూర్ టెక్నికల్ ఏఓ శ్రీదేవి, ఆవంచ సర్పంచ్ ప్రవంతి కరుణాకర్, ఉపసర్పంచ్, వ్యవసాయ విస్తరణ అధికారులు మోహన్, రుతు, దుర్గా ప్రసాద్, తేజస్విని రైతులు పాల్గొన్నారు.

# శ్రీ భక్తాంజనేయ శివ పంచాయతన విగ్రహ స్వామి ఊరేగింపు

## కోమటిపల్లి లో భక్తాంజనేయ దేవాలయ పున్న నిర్మాణ కార్యక్రమం





రామాయంపేట ప్రజా జ్యోతి రామాయపేట మున్సిపల్ పరిధిలోని కోమటిపల్లి గ్రామంలో శ్రీ భక్తాంజనేయ శివ పంచాయతన స్వామి విగ్రహ దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు గ్రామ ప్రజలు మరి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడు ఏసు గారి రమేష్ రెడ్డి మరియు జనతా పార్టీ నాయకుడు భానుచందర్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న శ్రీ భక్తాంజనేయ శివపంచాయతన దేవాలయ గుణ నిర్మాణానికి అందరు సహకారంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు .ఇందులో భాగంగా 23 నుండి 26 వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉంటాయని విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆధ్యాత్మిక ఆచార్యులు మాధవానంద సరస్వతి గారు ప్రత్యేక హానితులుగా వస్తున్నారని వాళ్ళు తెలిపారు ఈ కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు కూడా ఆహ్వానం పంపినామని వస్తున్నట్లు వారు తెలిపారు .సోమవారం రోజున రామాయంపేట పట్టణం నుండి స్వామివారి విగ్రహాన్ని ఊరేగింపుగా బ్యాండ్ మేళాలతో తీసుకువెళ్లారు.

# రాచన్న స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా॥సిద్దం.ఉజ్వల్‌రెడ్డి

జహీరాబాద్, ఫిబ్రవరి 23( ప్రజా జ్యోతి న్యూస్ )నియోజకవర్గ కోహీర్ మండలం బడంపేట గ్రామంలో జరుగుతున్న శ్రీ రాచన్న స్వామి సమేత భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవస్థాన జాతర మహోత్సవాలు కన్నులపండువగా సాగుతున్నాయి. ఈ జాతర మహోత్సవం సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం. ఉజ్వల్‌రెడ్డి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఉజ్వల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రాంత ప్రజల ఇష్టదైవమైన శ్రీ రాచన్న స్వామి వారి ఆశీస్సులు నియోజక వర్గ ప్రజలందరిపై ఉండాలని,అందరూ సుఖ:సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, అశ్విన్ పాటిల్, నథానెయల్, జగదీశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ అరుణ్‌కుమార్, అక్షయ్ జాదే, రాజుయాదవ్, నర్సింహాయాదవ్, ఆలయ ఉత్సవ కమిటీ మెంబర్లు జగదీశ్ స్వామి, శ్రీపాల్ రాజయ్య, రాజ్‌కుమార్ మరియు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నాగర్‌కర్నూల్ జిల్లా పసిబిడ్డను తొక్కి చంపేసిన రెడ్లపై చర్యలు

## కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు



నారాయణఖేడ్ ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) చాకలి వాళ్లు గుడిలోకి రావద్దని నెలల పసి పాపని కాల కింద తొక్కి చంపేసిన రెడ్ల పై చర్యలు తీసుకోవాలని వారికి సహకరించిన పోలీసులను సస్పెండ్ చేయాలని కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .నాగర్ కర్నూల్ జిల్లా కమ్మెర గ్రామంలో మల్లన్న జాతర జరుగుతున్న నేపథ్యంలో చాకలి కులస్తులు గుడిలోకి వెళ్లి దర్శనం చేసుకునేందుకు వెళ్లిన వారిని గుడిలోకి రావద్దని అనడంతో చంద్రకళ బాధితురాలి తమ్ముడు తిరగబడడంతో అతన్ని గోడ్డును కొట్టినట్టు కొడితే అతని అక్క దొర వదిలేయండి.కాళ్ళు మొక్కుతాం అని రెండు నెలల పసికందును రెడ్డి కాళ్ల దగ్గర పెట్టడంతో పసికందును కూడా చూడకుండా మానవత్వం లేకుండా కాలితో పసిబిడ్డను నలిపేసి విసిరేయడం జరిగిందని, దీంతో ఆ పసిబిడ్డ చనిపోవడం జరిగిందని, ఇలా దాడి చేసి దాడికి గురైన చాకలి కులస్తులపై నే రెడ్లు కేసు పెట్టడంతో పోలీసులు వారి మీద కేసు పెట్టడం సిగ్గుచేటు అని అన్నారు.రెడ్లకు సహకరించిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి దాడికి గురైన చాకలి కులానికి చెందిన చంద్రకళ కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.లేనియెడల చాకలి కులస్తులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కెవిపియస్ జిల్లా సహాయ కార్యదర్శి యస్ గణపతి, అంబేద్కర్ పూలే సెవ సమితి డివిజన్ అధ్యక్షులు యస్ నర్సింలు పాల్గొన్నారు.



## ఇతర రాష్ట్రాల వారి దందాలు స్థానికవేత్తల కు ఉపాధి కరువు...

**పానీ పూరి తో మొదలుపెడితే ప్రతి దందాలో ఇతర రాష్ట్రాలదే భావ - స్థానికంగా వృత్తి దందాలను మరిచి కమిషన్లు అలవాటు పడ్డ స్థానిక వ్యాపారవేత్తలు - స్థానికు లకు ఉపాధి కరువై మద్యం కు బానిసలు అవుతున్న యువకులు**

మనోహరాబాద్, ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి ) మెదక్ జిల్లా మనోహరాబాద్ రెండవ పారిశ్రామిక ప్రాంతంగా చెప్పుకోబాడుతున్న పారిశ్రామిక వాడలో ఇతర రాష్ట్రాల వ్యక్తులు పానీ పూరి దందాతో మొదలుపెడితే నిత్యవసర సరుకుల కిరాణా షాపుల వరకు ఇతర రాష్ట్రాల వారిదే దందాలు కొనసాగుతున్నాయి. స్థానికులకు ఉపాధి కరవై కమిషన్లకు అలవాటు పడ్డట్లు విశ్వాసనీయ సమాచారం కల్లకల్ ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్, పారిశ్రామిక ప్రాంతాల్లో ఇతర రాష్ట్రాల వారు సివిల్ కాంట్రాక్ట్ తో మొదలుపెడితే నిత్యవసర సరుకుల దందాతో కొరకు ఇతర రాష్ట్రాల వారికి చెందిన వారే ముందున్నారు. స్థానికంగా ఉన్న పారిశ్రామిక ప్రాంతంలో నిత్యవసర సరుకుల దందా చేసేవారు కరువైపోయారు. కమిషన్లకు అలవాటు పడి వృత్తి రీత్యా వ్యాపారులను వదులుకొని ఇతర రాష్ట్రాల వ్యాపారవేత్తలకు దందాలు వదులుకొని నెల నెల మామూలు తీసుకున్నట్లు ఇతర రాష్ట్రాల వారు తెలుపుతున్నారు. ఇదిలా ఉంటే దందాలు ఎక్కడ పోయాని ప్రజలు ఆరోపిస్తున్నారు వారిపై. కమిషన్ అలవాటు పడ్డ వీరు దందాలు వదులుకొని వీరిని ఎవరైనా ఏమన్నా అంటే మేమున్నామంటూ ముందుకొస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా వీరి వృత్తి వ్యాపారం నిర్వహించుకోవాలని అప్పుడే గ్రామ ప్రజలు వారిని గుర్తిస్తారని ప్రజలు వాపోతున్నారు ఇప్పుడైనా ఇతర రాష్ట్రాల వారిపై ఉక్కు పాదం మోపి తన వృత్తి దందాలను కొనసాగించాలని పలువురు కోరుతున్నారు.

## మత్తు పదార్థాల వినియోగంతో వచ్చే నష్టాలపై విద్యార్థులకు అవగాహన

కొడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 23 జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలుర ఆశ్రమ పాఠశాలలో సోమవారం రోజున మత్తు పదార్థాల వినియోగంతో వచ్చే నష్టాలపై ఆరు మరియు ఏడవ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు సైకియాట్రిస్ట్ దుర్గ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసై ఎంతోమంది విద్యార్థులు వారి జీవితాలను కోల్పోవడం జరుగుతుందని తెలిపారు మత్తు పదార్థాల వినియోగంపై వచ్చే నష్టాలు విద్యార్థులకు కులం కుశంగా తెలిపారు కార్యక్రమంలో సురేష్ హెచ్ డబ్ల్యు ఓ జయరాజు ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు ఉన్నారు



# గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలి





## పంచాయతీ నూతన వార్డు సభ్యులకు శిక్షణలో డీపీవో యాదయ్య

హవేలి ఘనపూర్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి: 23 హవేలి ఘనపూర్ మండల పరిధిలోనిగ్రామపంచాయతీల లో ఇటీవల ఎన్నికైన నూతన వార్డు సభ్యులకు మొదటి విడతగా 131 మంది వార్డు సభ్యులకు రైతు వేదిక నందు సోమవారం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణలో స్థానిక స్వపరిపాలన విధానం, గ్రామ అభివృద్ధి ప్రణాళికలు, నిధుల వినియోగం, పారదర్శక పరిపాలన వంటి అంశాలపై అవగాహన కల్పించారు.అధికారులు వార్డు సభ్యులకు గ్రామ సభ నిర్వహణ, ప్రజల సమస్యల పరిష్కారం, పన్నుల వసూళ్లు, సంక్షేమ పథకాల అమలు విధానం గురించి వివరించారు. అలాగే గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించడం, రికార్డుల నిర్వహణ, శుచిత మరియు పర్యావరణ పరిరక్షణ అంశాలపై మార్గదర్శకాలు ఇచ్చారు.ఈ శిక్షణతో నూతన సభ్యులు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని డి పి ఓ యాదయ్య, ఎంపీడీఓ ఆనంద్ పంచాయతీ అధికారి మాస్టర్ ట్రైనర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సమైక్య భవనాల భూమి పూజ

## 10 లక్షల నిధులతో సమైక్య భవనం.



కొండాపూర్ ప్రజా జ్యోతి మండల పరిధిలోని సి.కోనాపూర్‌లో, మందాపూర్ గ్రామాల్లో సమైక్య భవన నిర్మాణ పనులకు ఎంపీడీవో, చైర్మన్లు, సర్పంచ్ ల ఆధ్వర్యంలోభూమిపూజ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమైక్య భవనం గ్రామంలో సమావేశాలు, మహిళా సంఘాల కార్యక్రమాలు, శిక్షణ శిబిరాలు,వివిధ సామాజిక కార్యక్రమాలకు కేంద్రంగా నిలుస్తుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో చేపట్టిన ఈ భవనం త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సౌమ్యశ్రీ, మార్కెట్ కమిటీ చైర్మన్ అలవేణి నరసింహారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్, ఎంపీటీ శ్రీనివాస్, సర్పంచులు మహేశ్వరి కొమురయ్య,సంగమేశ్వర్, పంచాయతీ కార్యదర్శులు రజిత, ప్రణీత్ వార్డు సభ్యులు, గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### -ఎస్సై పోచయ్య

రేగోడ్ ప్రజా జ్యోతి ( ఫిబ్రవరి 23): మెదక్ జిల్లా రేగోడు జాతీయ రోడ్డు భద్రత భాగంగా రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని రేగోడు ఎస్సై పోచయ్య సూచించారు ఈ సందర్భంగా మండలం లోని మార్పల్లిలో సోమవారం రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ ప్రతీరోజు రోడ్డు నియమ నిబంధ నలు పాటిస్తూ సంవత్సరాంతం ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా డ్రైవర్లు వాహనాలను జాగ్రత్తగా నడపాలన్నారు. ఆటో డ్రైవర్లు సమయపాలన పాటించాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్లను ఉపయోగించొద్దని, ఇతరులతో మాట్లాడకుండా డ్రైవింగ్ చేయాలని సూచించారు. ఇతర వాహనాలను ఓవర్‌టేక్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. వాహనదారులు ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాలని చెప్పారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత



టేక్మాల్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 23:మండల పరిధిలోని కాద్లూర్ గ్రామానికి చెందిన నాయికోటి కిషన్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. స్నేహితుడి మరణాన్ని ఆయన తోటి స్నేహితులను కలిచివేసింది. టేక్మాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988 పదవ తరగతి బ్యాచ్ లో చదువుకున్న విద్యార్థులలో ఒకరైన కిషన్ మరణించడం చాలా బాధాకరంగా ఉందని మా చిన్ననాటి మిత్రున్నీ కోల్పోయామని సమాచారం తెలుసుకున్న ఆయన తోటి స్నేహితులు కమ్మరి సిద్దయ్య, యంఎ సలీం, భవాని లింగన్న ,జగదీశ్, కోటి రమేష్ లు కిషన్ కుటుంబానికి తమ వంతుగా ఆర్థిక సహాయంగా రూ. ముప్పై వేల రూపాయలను అందచేశారు. ఈ సందర్భంగా సలీం, సిద్దయ్య మాట్లాడుతూ.. కిషన్ మరణం తమనేంతో కలచివేసిందని అన్నారు. కిషన్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని కోరుకుంటూన్నట్లు వారు తెలిపారు.

# వృద్ధులకు సేవ చేయడం 'సామాజిక బాధ్యత'

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు..!

## డంగోరియా వృద్ధాశ్రమాన్ని సందర్శించిన విద్యార్థులు

నర్సాపూర్ ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) సమాజంలో వృద్ధుల పట్ల గౌరవం, సేవాభావాన్ని కలిగి ఉండటం ప్రతి విద్యార్థి ప్రాథమిక బాధ్యతని నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు. సోమవారం నర్సాపూర్‌లోని "డంగోరియా చారిటబుల్ ట్రస్ట్" ఆధ్వర్యంలో కొనసాగుతున్న వృద్ధాశ్రమాన్ని కళాశాల విద్యార్థులు సందర్శించారు. కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డా. డి. ఆదెప్ప, తెలుగు శాఖాధ్యక్షురాలు డా.జి.అనిత, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్–×× కోఆర్డినేటర్ డా.ఎ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ సందర్శన కొనసాగింది. ఆశ్రమంలోని వృద్ధులతో విద్యార్థులు కాసేపు ముచ్చటించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని తమ వంతు సాయంగా పండ్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు.




**సేవాభావం పెంపొందించుకోవాలి**

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో వృద్ధులు ఒంటరితనాన్ని అనుభవిస్తున్నారని, వారికి అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అధ్యాపకులు కొనియాడారు. విద్యార్థి దశ నుంచే ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మానవీయ విలువలు పెరుగుతాయని తెలియజెప్పారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు సుస్థిర వ్యవసాయం దిశగా కీలక అవగాహన సదస్సు





### -ఆత్మ సహకారంతో రైతులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం

### -మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ

వెల్దుర్తి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 23: వెల్దుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ సహకారంతో రైతులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యం మరియు వరి పంట సాగులో పాటించాల్సిన జాగ్రత్తలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఆమె మాట్లాడుతూ జీవన ఎరువుల వినియోగం వల్ల నేల సారవంతం పెరుగుతుందని,అధికంగా రసాయన ఎరువులు వాడటం వలన నేల నాణ్యత తగ్గిపోవడం, దిగుబడులు తగ్గడం, ఖర్చులు పెరగడం వంటి సమస్యలు ఎదురవుతాయని స్పష్టం చేశారు.రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పద్ధతులు అవలంబించి, ప్రకృతి స్నేహి విధానాలు పాటించాలని ఆమె సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# కుమ్మెర ఘటనలో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ డిమాండ్ - మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సంతోష్ రావు.**

ప్రజా జ్యోతి రేగోడ్ ఫిబ్రవరి 23 : కుమ్మెర ఘటనలో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, న్యాయం జరిగే వరకు రాష్ట్రవ్యాప్తంగా మానవ హక్కుల ఉద్యమం చేపడతామని రేగోడ్ మండలం టి. లింగంపల్లి గ్రామానికి చెందిన ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సంతోష్ రావు తెలిపారు.సోమవారం ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ...నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో ఈ నెల 21న జరిగిన అమానుష ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు నెలల పసికందును నిర్దాక్షిణ్యంగా తొక్కి చంపడం, మహిళలపై వ్యక్తిగతంగా విచక్షణా రహితంగా దూషిస్తూ దాడి చేయడం మానవత్వానికే మాయని మచ్చని అన్నారు. ఇది కేవలం ఒక కుటుంబంపై జరిగిన దాడి మాత్రమే కాకుండా, సమాజంలోని మానవ హక్కులపై జరిగిన దారుణ ఉల్లంఘన అని వారు పేర్కొన్నారు. అభం శుభం తెలియని పసి శిశువు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, మహిళల గౌరవాన్ని భంగం కలిగేలా ప్రవర్తించడం సిగ్గుచేటని ఖండించారు. నిందితులపై వెంటనే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుని, వేగవంతమైన విచారణ జరపాలని డిమాండ్ చేశారు.బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించి, వారికి రక్షణ కల్పించాలని కోరారు. న్యాయం జరగకపోతే రాష్ట్ర, జిల్లా స్థాయిలో మానవ హక్కుల పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు నిర్వహించేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు.సమాజంలో మళ్ళీ ఇలాంటి సంఘటనలు జరగకుండా శాంతి, భద్రత లు, మహిళల గౌరవం కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని ప్రభుత్వనికి గుర్తు చేశారు.





## 118 ఎకరాల అసైన్మెంట్ ల్యాండ్ ను కబ్జాలకు గురికాకుండా  చూడాలి..

### బిజెపి మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి.

సదాశివపేట ఫిబ్రవరి 23 ప్రజాజ్యోతి: భారతీయ జనతాపార్టీ మాజీ రాష్ట్ర కౌన్సిల్ సబ్బ్యులు శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ కలిసి సదాశివపేట పట్టణ శివారులో బైపాస్ కు అతిదగ్గరలో ఉన్న 165 సర్వే నశీబర్ లోని 118 ఎకరాల అసైన్మెంట్ ల్యాండ్ కబ్జాలకు గురికాకుండా చూడాలని వినతి పత్రం అందజేశారు.. వినతిలో ల్యాండ్ కబ్జాకు గురైతున్నశీదు న వెంటనే విచారణ జరిపించి కబ్జాలను తొలగించి వారిపై కఠినచర్యలు తీసుకొని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే భావితరాలకు మేలుచేసినవారావుతారు. యిప్పటి వరకు సదాశివాపేట లొ స్టేడియం గ్రౌండ్ లేదు వాకింగ్ ట్రాకు లేదు పార్కులేదు. ప్రజల అవసరాలకోసం ప్రభుత్వం స్వాదీనం చేసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో మెదక్ పార్లమెంట్ కన్వీనర్ కోవూరు సంగమేశ్వర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోటచంద్రశేఖర్, జిల్లా ప్రధానకార్యదర్శి మానిక్రావ్, ఓదేలారాజేశ్వరి, కృష్ణా గౌడ్, శివలింగం, శంకర్ రెడ్డి, సుధాకర్ లు పాల్గొన్నారు.

118 ఎకరాల అసైన్మెంట్ ల్యాండ్ కబ్జాకు గురి కాకుండా చూడాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు.

## అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యం.

### గ్రామ సంఘం భూమి పూజ కార్యక్రమంలో

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న.



సదాశివపేట ఫిబ్రవరి 23 ప్రజాజ్యోతి: మండలం ఇశ్రితాబాద్ గ్రామ సంఘం భవనం కొరకు సోమవారం భూమి పూజ కార్యక్రమం గ్రామ సర్పంచ్ హాజరై.బలరాం అనిత శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామ సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో చాట్ల సిద్దన్న మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్యఅతిథిగా భూమి పూజ నిర్వహించరు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి అధికార కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేదల సంక్షేమం గ్రామ అభివృద్ధి పెద్దలు జగ్గారెడ్డి తోనే సాధ్యం అవుతుందన్నారు.. ఈకార్యక్రమంలో మహిళా సంఘం సభ్యరాలు మరియు శ్రీనివాస్ ఏపిఎం సీసీలు శేఖర్ లాల్ బహదూర్ సింగ్ గ్రామ సంఘం సభ్యరాలు మరియు ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుపాల్గొనడం జరిగింది. గ్రామ సంఘం భవన పూజ కార్యక్రమం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు చాట్ల సిద్ధన్న.

# ఉపాధ్యాయులు అంకితభావంతో బోధించాలి

### . మండల విద్యాధికారి ఎన్.శంకర్.



సదాశివపేట ఫిబ్రవరి 23 ప్రజాజ్యోతి: హైదరాబాద్ ఎస్సీఈఆర్టీలో శుక్రవారం జరిగిన పప్పెట్రీ పోటీలో సంగారెడ్డి జిల్లా నుండి సదాశివపేట మండల ఉపాధ్యాయులు పాల్గొని ప్రతిభ చూపిన సందర్భంగా మండల విద్యాధికారి శంకర్ వారికి సోమవారం సదాశివపేటలో జరిగిన ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మండలంలోని కోనాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ మరియు నిజాంపూర్ కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సునీతలు శుక్రవారం ఎస్సీఈఆర్టీ హైదరాబాద్ లో జరిగిన పప్పెట్రీ పోటీలలో పాల్గొని ప్రతిభ చూపినారని తెలియజేశారు. జిల్లా నుండి ఎంపిక కాబడిన ముగ్గురిలో ఇద్దరూ సదాశివపేట మండలానికే చెందిన వారే కావడం విశేషం అన్నారు. కాంప్లెక్స్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపిన ఉపాధ్యాయులు జర్నయ్య మరియు శివకుమార్ లకు కూడా సన్మానం చేసినారు. ఈ సందర్భంగా ఎంఇఓ శంకర్ మాట్లాడుతూ మండలంలోని అందరూ ఉపాధ్యాయులు అంకిత భావంతో కష్టపడి భోదించి మండలానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి, జయసుధ కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్స్ అబ్దుల్ కలాం,మహేష్, పద్మ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మండల విద్యాధికారి ఎన్ సెంటర్.

# విద్యార్థులకు పెన్నులు, పరీక్ష ప్యాడ్లు పంపిణీ





అల్లాదుర్గం ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం.. అల్లాదుర్గం జెడ్పిహెచ్ఎస్, కస్తూర్బా గాంధీ పాఠశాల పదో తరగతి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సోమవారం పెన్నులు, పరీక్ష ప్యాడ్లుపంపిణీ చేశారు. ఆలయ పురోహితులు ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు.గ్రామంలో వెలిసి ఉన్న పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అనుగ్రహంతో పదవ తరగతి పరీక్షల్లో చక్కటి ఉత్తీర్ణత సాధించి పిల్లలు ఉన్నత స్థాయికి వెళ్లాలని సదుద్దేశంతో దేవాలయ కమిటీ తరఫున శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదంగా పెన్ను, పరీక్ష ప్యాడ్ తో పాటు .. బాసర సరస్వతి క్షేత్రంలో అమ్మవారి దగ్గర అర్చన చేసినటువంటి కుంకుమను పిల్లలకు అందజేశారు.. ఇందులో భాగంగా పిల్లలు ఉన్నత స్థాయికి వెళ్లి రాబోయే రోజుల్లో తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువులకు గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి

### సిఐ రేణుక రెడ్డి



అల్లాదుర్గం ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నేషనల్ హైవే 161 పైన సెకండ్ పేజ్ అండ్ అలైవ్ ప్రోగ్రాం కు సంబంధించి వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని సీఐ రేణుక రెడ్డి సోమవారం వాహనదారులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ 40, 60, 80, స్పీడ్ లో వెళ్లే వాహనాలు ఏ ఏ లైన్ లో వెళ్లాలో అతివేగం వలన మరియు తాగి డ్రైవింగ్ చేయడం వల్ల ఎక్కువ యాక్సిడెంట్ జరుగుతున్నాయని హెల్మెట్ వాడకపోవడం వల్ల మృతుల సంఖ్య పెరుగుతున్నదని అందరూ ట్రాఫిక్ నియమాలు పాటించి తమ తమ ప్రాణాలను కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శంకర్, నేషనల్ హైవే సిబ్బంది వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.



### గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతాం

## సర్పంచ్ పుట్లగల్ల యోహాన్

### మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ

కొల్చారం (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 23: గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథం వైపు తీసుకెళ్తూ ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని సర్పంచ్ పుట్లగల్ల యోహన్ స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని వరిగుంతం గ్రామానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైనా 10 లక్షల నిధుల తొ మహిళా సమైక్య భవనం నిర్మాణం కోసం మాజీ జెడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్, మాజీ సర్పంచ్ అక్కం గారి శ్రీధర్ గౌడ్, ఎండి సాజిత్ ఖాన్, సిసి చోటే మియా, మహిళ సమైక్య అధ్యక్షురాలు జ్యోతి, మాజీ అధ్యక్షురాలు కమ్మరి జ్ఞానేశ్వరి, వివోఏ లు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం పనులను ప్రారంభించారు. సర్పంచ్ తొ పాటు ఉప సర్పంచ్ బాంచ వీరేశం ,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు భూమి పూజలో పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరైన ఆవుల రాజిరెడ్డి

శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 23: శివ్వంపేట మండలం ఉసిరికపల్లి గ్రామానికి చెందిన వడ్ల అశోక్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను అభినందించి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,పిఎసిఎస్ మాజీ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి,వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు లక్ష్మీకాంతారావు,నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం,పోతారం సర్పంచ్ మహేందర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడితే అధిక నష్టాలు

### అవగాహనా లో శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ

కొల్చారం (ప్రజాజ్యోతి ), ఫిబ్రవరి 23: రంగంపేట్ రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) సౌజన్యంతో రైతులకు ప్రకృతి వ్యవసాయం మరియు ప్రస్తుతం వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ పంటలలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. నేలలో సేంద్రియ కర్బనం ప్రాముఖ్యత గురించి మరియు దానిని ఎలా పెంచుకోవాలో వివరించడం జరిగింది. రైతులకు వ్యవసాయంలో వస్తున్నటువంటి నూతన సాంకేతిక అంశాలు, యూరియా వాడకం తగ్గించడం, మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాల గూర్చి, భూగర్భ జలాల పరిరక్షణ కోసం సాగు నీటి వినియోగం పై అవగాహన, పంటల మార్పిడి వంటి అంశాల గూర్చి విస్తృతంగా రైతులకు అవగాహన




కల్పించారు. మండల వ్యవసాధికారి మాట్లాడుతూ సబ్సిడీలో వ్యవసాయ యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయని కావలసినవారు వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి డివిజన్ ఏ డి ఏ పుణ్యవతి , మండల వ్యవసాయ అధికారి శ్వేత , ఏఈఓ లు రోజా, అంబికా మరియు రైతులు పాల్గొన్నారు.

# ఓటమి గెలుపుకు నాంది

### మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్

### ఘనంగా ముగిసిన రాష్ట్రస్థాయి సాఫ్టాల్ క్రీడోత్సవాలు

మెదక్ (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 23: మెదక్ జిల్లా కేంద్రంలోని అవుట్డోర్ స్టేడియం, వెస్లీ క్రీడా మైదానాలలో గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న సెకండ్ ఎడిషన్ సీఎం కప్ 2025 సాఫ్ట్బాల్ రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాలు ఘనంగా ముగిశాయి. సోమవారం సాయంత్రం ఔట్డోర్ స్టేడియం, మెదక్ లో రాష్ట్ర స్థాయి క్రీడల ముగింపు కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి సాఫ్ట్బాల్ క్రీడలో గెలుపొందిన క్రీడాకారులకు మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎం నగేష్ ,జిల్లా విద్యాధికారి శ్రీమతి విజయ ముఖ్య అతిథులుగా విచ్చేసి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా రమేష్ గంగాల జిల్లా యువజన మరియు క్రీడల అధికారి వ్యవహరించారు. ముఖ్య అతిథి నగేష్ మాట్లాడుతూ గెలుపు ఓటములు సమానమని ఓడిన వారు నిరుత్సాహ పడకుండా మరింత పట్టుదలతో కష్టపడి క్రీడలలో రాణించేలా కృషి చేయాలని అన్నారు. క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. నాలుగు రోజులపాటు విజయవంతంగా రాష్ట్రస్థాయి క్రీడలను నిర్వహించిన జిల్లా యువజన మరియు క్రీడల అధికారి రమేష్ గంగాలను అభినందించారు. రాష్ట్రస్థాయి క్రీడలు ఈనెల 20 నుండి 23 వరకు జరిగాయి. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం సుమారు 6 గంటల వరకు క్రీడలను నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని 25 జిల్లాల నుండి సుమారుగా 700 మంది క్రీడాకారులు, 30 మంది



కోచ్, మేనేజర్లు, 70 మంది వ్యాయామ ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయి క్రీడలో పాల్గొనడం జరిగింది. నాలుగు రోజులపాటు కొనసాగిన సాఫ్ట్బాల్ రాష్ట్ర స్థాయి క్రీడలలో పురుషుల విభాగంలో రంగారెడ్డి జిల్లా ప్రథమ స్థానం, హైదరాబాద్ జిల్లా ద్వితీయ స్థానం, జయశంకర్ భూపాలపల్లి తృతీయ స్థానం, మహిళల విభాగంలో నిజామాబాద్ జిల్లా ప్రథమ స్థానం, సిద్దిపేట జిల్లా ద్వితీయ స్థానం, మహబూబ్నగర్ జిల్లా తృతీయ స్థానంలో నిలిచి బహుమతులను అందుకోవడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ రాజిరెడ్డి గారు, సాఫ్ట్బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రెటరీ శోభన్ బాబు, సాఫ్ట్బాల్ ఇండియా కోచ్ కృష్ణ, అంతర్జాతీయ క్రీడాకారుడు అభిషేక్ గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు గారు, మెదక్ జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్యాంసుందర్ శర్మ, వ్యాయామ ఉపాధ్యాయులు మాధవరెడ్డి, దేవేందర్ రెడ్డి, చంద్రమోహన్, అశోక్, ప్రభాకర్, మనోహర్, రమేష్, శంకర్, సత్యం, శ్యాం, రవి, సుజాత కుమారి, పద్మ, లతీఫా, కళ్యాణి, విజయకృష్ణ, ప్రతాప్ సింగ్, శ్రీధర్ రెడ్డి, డి.వై.ఎస్.ఓ. కార్యాలయ సిబ్బంది రాజు,మనీషా, సాయిబాబా, సిద్ధిరాములు తదితరు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్

రాయికోడ్ ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) మండలంలోని నాగన్ పల్లిలో ఉపాధి హామీ పనులను సర్పంచ్ నవనీత విష్ణువర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి హామీ పనులను అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ పనులు గ్రామాల అభివృద్ధికి దోహదపడతాయని, పేద ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.





## జోగిపేట వాసికి ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ అందజేసిన మంత్రి దామోదర

### -'మంచి మనసున్న మారాజు' అంటూ మంత్రి చొరవను అభినందిస్తున్న నగరవాసులు

అందోలు, ఫిబ్రవరి23, (ప్రజాజ్యోతి): ప్రజల ఆరోగ్యం కోసం మెరుగైన చికిత్స మెరుగైన వైద్యం విషయంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తీసుకునే చొరవకు, చూపే శ్రద్ధకు తార్కాణంగా నిలుస్తున్న సంఘటనలు కోకోల్లలు. ప్రజల ఆరోగ్యమే తమ ప్రజా ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యం అన్న విషయాన్ని మరోసారి కార్యరూపంలో చూపిస్తూ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సోమవారం జోగిపేట వాసికి ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్‌ను అందజేశారు. జోగిపేట 16వ వార్డుకు చెందిన గంజి మల్లేశం దీర్ఘకాలంగా తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మంత్రి దృష్టికి రావడంతో ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ సోమవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ స్వయంగా గంజి మల్లేశం కుటుంబ సభ్యులకు ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్, బైపాస్ మెషిన్‌ను అందజేశారు. మెరుగైన చికిత్స కోసం ఇప్పటికే లక్షల రూపాయలు ఖర్చు చేసి, ప్రతినెలా రూ.10 వేల వ్యయంతో ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్, బైపాప్ మెషిన్ అద్దెకు తీసుకుంటున్న కుటుంబానికి మంత్రి సాంత్వన చేకూర్చారు. మంత్రి చూపిన చొరవ పట్ల మల్లేశం కుటుంబీకులు, నగరవాసులు సంతోషం వ్యక్తం చేస్తూ 'మంచి మనసున్న మారాజు' అంటూ మంత్రిని కీర్తిస్తున్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బొడిశెట్టిపల్లి గ్రామంలో మహిళా సంఘం భవన శంకుస్థాపన

మునిపల్లి ఫిబ్రవరి 23 ప్రజాజ్యోతి: బొడిశెట్టిపల్లి గ్రామంలో మహిళా సంఘం భవన శంకుస్థాపన సర్పంచ్ ఆధ్వర్యంలో పొట్టిగారి మల్లేశ్వరి సంగన్న మరియు ఉప సర్పంచ్ కుమ్మరి బసవరాజ్ మహిళా సంఘం సీఈవో అనిత మరియు మహిళా సంఘం గ్రూప్ సభ్యులు మాజీ సర్పంచ్ వనిత పాండు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పడమట జైనోద్దీన్ గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది



# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేష రెడ్డి

### జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు బాసన్నగారి బాల్ రాం



అల్లాదుర్గం ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం.. గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం లు అన్నారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని ఎల్లమ్మ చెరువు సమీపంలో 27 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి కల్వర్టు నిర్మాణ పనులను సోమవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజా పాలన సాగిస్తుందని పేర్కొన్నారు. గ్రామాల లో అన్ని మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తూ గ్రామ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రావు, ప్రధాన కార్యదర్శి, బాల కిషన్, కాగితంపల్లి మాజీ సర్పంచ్ బాల్రాజ్, ఉపసర్పంచ్ పాండు, వార్డ్ మెంబర్లు భూమమ్మ, యాదగిరి, నాయకులు బేతయ్య, శ్రీశైలం, సదానందం, గఫర్, ఉన్నారు

# లయన్స్ క్లబ్ సభ్యులు శాసన సభ్యులుగా ఎదగాలి

### -క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ ఎస్. రవీందర్ గౌడ్

### -ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన క్లబ్ సభ్యులకు ఘన సత్కారం



అందోలు, ఫిబ్రవరి23, (ప్రజాజ్యోతి): జోగిపేట లయన్స్ క్లబ్ సభ్యులు శాసనసభ్యులుగా ఎదగాలని క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ ఎస్.రవీందర్ గౌడ్ అన్నారు. జోగిపేట లయన్స్ క్లబ్ సభ్యులు ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కావడం పట్ల ఆదివారం రాత్రి స్థానిక లయన్స్ భవన్ లో వారిని ఘనంగా సత్కరించారు. అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ గా ఎస్. కృష్ణారెడ్డి, కౌన్సిలర్లుగా పట్లూరి శివ శేఖర్, తోట్ల రామకృష్ణ, పట్లోళ్ల రేఖ ప్రవీణ్, పల్లె మంజుల శ్రీకాంత్, రాచకొండ జ్యోతి ప్రదీప్ గౌడ్, అక్సాని పల్లి సర్పంచ్ మధుమతి హరినారాయణ వర్మ లు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందడంతో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ ఎస్. రవీందర్ గౌడ్, డిస్టిక్ పిఆర్ఓ డాక్టర్ కే. అనంత రెడ్డి, సీనియర్ క్లబ్ సభ్యులు ఎస్. జగన్ మోహన్ రెడ్డి లు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. రవి శేఖర్ రెడ్డి, జీ. సంతోష్, కోశాధికారి ఎం. మల్లేశం, క్లబ్ సభ్యులు కూడా వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ డాక్టర్.రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ సభ్యులు రాబోవు రోజుల్లో అందోలు నియోజకవర్గం నుంచి శాసనసభ్యులుగా పోటీ చేసి గెలవాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో అందోలు రిజర్వేషన్లు మారనున్న నేపథ్యంలో సభ్యులు ఇప్పటినుంచే తమ పనుల్లో నిమగ్నం కావాలని, క్లబ్ తరపున కొనసాగుతున్న సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు, విస్తృత ప్రచారానికి తెరలేపాలని సూచించారు. సమాజంలో రాజకీయ చైతన్యం పెంపొందించే దిశగా సంస్థ సభ్యులు చురుకుగా వ్యవహరించాలని, రాజకీయం కూడా ఓ నిస్వార్థ సేవయే అని, పేదలకు మంచి చేయడానికి సరైన వేదిక రాజకీయ రంగం అని, అందులో మన వంతు పాత్ర పోషించేందుకు చట్టాలు రూపొందించుటలో భాగస్వాములు అయ్యేందుకు సమాజంలో నిస్వార్థంగా సేవలందిస్తున్న లయన్స్ క్లబ్ తరపున శాసన సభ్యులుగా ఎదగాల్సిన ఆవశ్యకత ఉందని, అందుకోసం క్లబ్ సభ్యులు కృషి చేయాలని, ఆ దిశగా ప్రజల్లో లయన్స్ క్లబ్ సభ్యులకు ఉన్న మంచి పేరు ఉపయుక్తంగా ఉంటుందని ఆయన క్లబ్ సభ్యులకు సూచించారు.

# స్థానిక స్వపరిపాలనలో వార్డు సభ్యుల పాత్ర పై 5రోజుల శిక్షణ

### -మొదటిరోజు పంచాయితీ విధులు, కార్యదర్శి విధులపై అవగాహన సదస్సు

### -ప్రజా ప్రతినిధుల కరదీపిక, శిక్షణ సామాగ్రీల పంపిణీ

అందోలు, ఫిబ్రవరి23, (ప్రజాజ్యోతి): స్థానిక స్వపరిపాలనలో వార్డు మెంబర్ల పాత్ర పై జరుగుతున్న ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం సోమవారం మొదలైంది. శిక్షణలో భాగంగా మొదటి రోజు పంచాయితీ విధులు, కార్యదర్శి విధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. అందోలు మండల ఎంపీడీవో కార్యాలయంలో కొనసాగే 5రోజుల శిక్షణా తరగతులను ఎంపీడీవో రాజేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొదటగా నూతనంగా ఎన్నికైన వార్డు మెంబర్లకు అభినందనలు తెలిపారు. అనంతరం ఐదు రోజుల శిక్షణ లో పాల్గొనేందుకు వచ్చిన సభ్యులకు పంచాయతీ ప్రజాప్రతినిధుల కరదీపిక, శిక్షణ సామాగ్రిని అందజేశారు. శిక్షణలో భాగంగా పంచాయత్ రాజ్ చట్టం, గ్రామ పంచాయయతీ వార్డు సభ్యుల విధులు-బాధ్యతలు, నిధుల వినియోగం, సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పెన్షన్స్, ఉపాధి హామీ చట్టం, పారిశుధ్యం, వీధి దీపాలు, గ్రామపంచాయతీ అభివృద్ధి పనులు వంటి వాటి గురించి పూర్తి అవగాహన కల్పిస్తారని ఎంపీడీఓ తెలుపారు. కాగా కార్యక్రమంలో శిక్షకులు వినీత్ కుమార్, మల్లేశం, సిద్దమ్మ, సుమన్ లు మొదటిరోజు పంచాయత్ రాజ్ చట్టం, గ్రామ పంచాయతీ విధులు, పంచాయతీ కార్యదర్శి విధులు వంటి అంశాలపై చర్చించారు.





## మార్కండేయ ఆలయంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి కొడుకు కోడలుకు ఘనసన్మానం

నారాయణఖేడ్ పిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాంతంలోని వెంకటాపూర్ చౌరస్తావద్దగల మార్కండేయ ఆలయవార్షికోస్తవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగ నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పెట్లోళ్ళ సంజీవరెడ్డి కూరుడు అనురాగ్ రెడ్డి కోడలుమౌనిక నూతన దంపతులకు ఆహ్వానించి మార్కండేయ ఆలయ కమిటీ ఘనంగా సన్మానించారు. అనంతరం గిఫ్ట్ బహుమానం అందించారు. నారాయణఖేడ్ బ్రాహ్మణ పూజారి ద్వారా ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే కొడుకు కోడలుకు ఆలయ కమిటీ సభ్యులు అనంతం నరసింహులు మంచి గిఫ్ట్ బహుమతిని అందించారు ఈ కార్యక్రమంలో మార్కండేయ భక్తులు అభిమానులు, భక్తులు పాల్గొని వార్షికోత్సవశీ ఘనంగా నిర్వహించడం జరిగింది.

## అభివృద్దే నా లక్ష్యం.. యువత మార్పే నా ధ్యేయం..

### - సర్పంచ్ నరసింహారావు దేశ్పాండే



టేక్మాల్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 23: మా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి లక్ష్యంతో ముందుకు సాగుతున్నానని మండల పరిధిలోని దాదాయి పల్లి గ్రామ సర్పంచ్ నరసింహారావు దేశ్ పాండే అన్నారు. సోమవారం గ్రామంలో పార్క్ ఏర్పాటుకు తన సొంత అర ఎకరం స్థలాన్ని కేటాయించి సుమారు 35 లక్షల వ్యయశీ తో మొక్కలు నాటించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆయన మాట్లాడుతూ.. తమ స్వలాభం కోసం కాకుండా గ్రామ అభివృద్ధికై పాటు పడుతూ గతంలో గ్రామ అభివృద్ధి అంతంత మాత్రం జరగగా ఈ ఐదు సంవత్సరాల పరిపాలనలో గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. గ్రామంలో ఎలాంటి ఆటుపోట్లు లేకుండా ప్రతి పౌరుడిని సక్రమమైన మార్గంలో నడిపే విధంగా చూస్తూ యువత చెడు దారి పట్టకుండా గ్రామంలో సకల సౌకర్యాలు ప్రజలకు అందే విధంగా ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ ఉంటానన్నారు. గ్రామంలో అక్రమ మద్యశీ అమ్మకాలు జరుపకూడదని నిర్ణయించారు. ఈ సందర్భంగా సిఐ రేణుక మాట్లాడుతూ.. గ్రామంలో చదువుకున్నటువంటి వ్యక్తిని సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామంలో మార్పు ఎలా వస్తుందో అన్నదానికి దాదాయపల్లి గ్రామ సర్పంచే నిలువెత్తు సాక్షమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగేశ్వర్, టేక్మాల్ మండల విద్యుత్ ఏఈ ఉదయ్ భాస్కర్, ఉప సర్పంచ్ శోభ, వార్డు సభ్యులు జోగినాథ్, చాంద్ పాషా, బంటు దుర్గయ్య, రాజు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కాముని చెరువు ఆయుకట్టు కింద 9 సంవత్సరాల తర్వాత నాట్లు వేసిన రైతులు

కల్హేర్, 23.ఫిబ్రవరి. ట(ప్రజా జ్యోతి : సంగారెడ్డి జిల్లాలోని సంయుక్త మండలం కల్హే ర్ లోని ప్రధాన నల్లవాగు ప్రాజెక్ట్ ద్వారా ఐదేళ్ల కాలంలో ఎన్నడూ లేనివి ధంగా ఈ ఏడాది కల్హేర్, సిర్గా పూర్ మండలాల్లో యాసంగి పంటలు పచ్చని కళను సంత రించుకున్నాయి. వర్షాకాలం చివరిలో కురిసిన భారీ ఈ ప్రాంత రైతుల్లో పరవశాన్ని నింపింది. ఐదు సంవత్సరాల అనం తరం పూర్తిస్థాయిలో యాసంగిలో పంటల వేయడం విశేషం. కల్హేర్, సిర్గాపూర్ మండలాల్లో నీటిపారుదల శాఖ, పంచాయితీ రాజ్ శాఖల ఆధీనంలోని80. చెరువులు, కుంటలు నిండు కుండలను తలపిస్తుండడంతో రికార్డుస్థాయిలో జొన్న, వరి పంటలు వేశారు. ముఖ్యంగా ఉమ్మడి మెదక్ జిల్లాలోనే అతి పెద్దచెరువు అయిన కల్హేర్ కాముని చెరువు కింద తొమ్మిదేళ్ల విరామం తర్వాత మళ్లీ వరి పంట వేయడం విశేషం. రైతుల యొక్క ఆహల్లాదానికి వారి యొక్క సంతోషానికి హద్దులు లేవు గంగమ్మ తల్లి రైతులకు కర్ణునించిందని గంగమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకుంటున్నారు సిర్గాపూర్ పంటలకు నల్లవాగు కుడి కాలువ నుంచి సరఫరా అవుతున్న నీరు ఏపుగా పెరిగిన జొన్న పంట వండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల ద్వారా దాదాపు 5వేల ఎకరాలకు సాగునీరందుతుండ డంతో ఆయకట్టుంతా పచ్చద నంతో మురిసిపోతోంది. సమృ ద్ధిగా వర్షాలు కురియండతో మరో వైపు బోరుబావుల కింద ఆశాజన కంగా సాగుతోంది. అయితే, నల్ల వాగు చివరి ఆయకట్టు గ్రామాలైన. క్రిష్ణాపూర్, ఇందిరానగర్,



మార్డి, కల్హేర్ శివారుల్లో వేసిన జొన్న పంటకు సాగు నీరు అందడం లేదని రైతులు కొంత ఆందోళన చేస్తు న్నారు. అధికారులు స్పందించి చివరి ఎకరం వరకు నీరు అందించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ పంటలతో రైతులకు ప్రయోజనమే కాకుండా ప్రస్తుత ఆకులు రాలే కాలంలో మోడు వారిన వృక్షాల మధ్య పచ్చదనంతో కూడిన చేనులు కను విందు చేస్తున్నాయి. పచ్చని పంటలతో రోడ్డుకు ఇరువైపులా అల్లాదన్నిస్తున్నాయి అలాగే కామన్ చెరువు 9 సంవత్సరాల తర్వాత దాదాపు 400 ఎకరాల భూమి పచ్చని పరుపులా కనిపించడం రైతుల కళ్ళలో ఆనందాన్ని నింపుతున్నాయి గంగమ్మ కరుణ వలన నేడు రైతులు తమ వరి పొలాలను నోట్ల ద్వారా వేసుకోవడం తలుపులు తీసుకోవడం వంటివి చేస్తున్నారు వారి ఆహ్లాదానికి వారి సంతోషానికి హద్దులే అన్నట్టు ఉన్నారు రైతులు.

# భక్త మార్కండేయ మహర్షి త్యాగం వెలకట్టలేనిది గుట్టపు మచ్చేందర్

నారాయణఖేడ్ పిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణ సమీపంలోని వెంకటాపూర్ చౌరస్తాలో గల శ్రీ భక్త మార్కండేయ మందిరం మొదటి వార్షికోత్సవ కార్యక్ర మానికి ఆలయ కమిటీ ఆహ్వానం మెరకు అక్కడికి విచ్చేసి మార్కండేయూ ని దర్శనం చేసుకుని తదుపరి వేద పండితుల ఆశీర్వచనాలు తీసుకున్న జి ఎం ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ బి ఆర్ ఎస్ నాయకులు గుట్టపు మచ్చేందర్ అనంతరం ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీ బాధ్యులు. అనంతరం గుట్టపు మచ్చేందర్ మాట్లాడుతూ...... భక్త మార్కండేయుడు శివుని గొప్ప భక్తుడని, ఆయనకు అమర త్వం అనే వరం ప్రసాదించాడని, ఆయన బోధనలు శాశ్వతమైన ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందిస్తాయని, ప్రజలు ధర్మం మరియు భక్తిని ఆచరించడానికి ప్రేరేపిస్తాయన్నారు. తద్వారా ఆరోగ్యకరమైన, దీర్ఘమైన, సంపన్నమైన జీవితం లభిస్తుందన్నారు.



మార్కండేయుడు ఋషి మృకండుడని, అతని భార్య మరుద్మతి దంపతులకు జన్మించాడన్నారు. చాలా సంవత్సరాలు సంతానం లేదని, మృకండు శివుడిని సంతోషపెట్టడానికి కఠినమైన తపస్సు చేసాడన్నారు . శివుడు తన ముందు ప్రత్యక్షమైనప్పుడు, అతను వారికి రెండు ఎంపికలు ఇచ్చాడన్నారు. శివుడు రెండు ఎంపికలు ఇచ్చాడని,మొదటివాడు 16 సంవత్సరాలు మాత్రమే జీవించే ధర్మవంతుడని, మతపరమైన కుమారుడు. రెండవవాడు దీర్ఘాయుష్షు కలిగిన కుమారుడని, అతనికి తక్కువ తెలివితేటలు ఉంటాయని, ఋషి మృకండు మొదటి ఎంపికను ఎంచుకున్నాడని, మార్కండే యుడు జన్మించాడన్నారు. అతను లోతైన జ్ఞానం కలిగిన అత్యంత అంకితభావం కలిగిన ఆత్మ. అతనికి దైవంతో ప్రత్యేక సంబంధం ఉందన్నారు.ఆ ఋషి తీవ్రమైన తపస్సు చేసాడని,తన మరణం సమీప స్తున్నట్లు చూసిన మార్కండేయుడు భగవంతుని కోసం తీవ్రమైన తపస్సులో మునిగిపోయాడన్నారు. శివుడు. యమరాజు తన ప్రాణాన్ని తీయడానికి వచ్చినప్పుడు, అతను శివలింగాన్ని గట్టిగా పట్టుకుని, శివుని నామాన్ని ఉత్సాహంగా జపించడం ప్రారంభించాడన్నారు.యమరాజు తన పాశాన్ని మార్కండేయ ముని చుట్టూ విసి రాడని, ఆ పాశం శివలింగాన్ని కూడా చుట్టుకుందన్నారు. శివుడికి కోపం తెప్పించి ందని, అతను యమరాజుపై దాడి చేసి అతనిని ఓడించాడన్నారు. తన త్రిశూలంతో యమరాజును చంపిన తరువాత, శివుడు అతన్ని బ్రతికించాన్నారు. శివుడు ఆ ఋషికి ఒక వరం ప్రసాదించాడని మార్కండేయుని అచంచల భక్తి శివుడిని ఎంతో సంతోషపెట్టిందన్నారు. ఆయన ఆ మహర్షికి అమరత్వం అనే వరం ప్రసాదించి, తాను ఎల్లప్పుడూ 16 సంవత్సరాల వయస్సులోనే ఉంటానని చెప్పాడన్నారు. అందుకే శివుడిని కాలంతకుడు (మృత్యువు నాశనము చేయువాడు) అని పిలుస్తారన్నారు.

విశ్వాసం విధిని మార్చగలదని, మార్కండేయుడు యమరాజుతో తల పడటం, అచంచలమైన విశ్వాసం మారని విధిని కూడా మార్చగలదని సూచిస్తుందన్నారు. శివుడి పట్ల ఆయనకున్న సంపూర్ణ భక్తి అతని విధిని మార్చివేసిందని,భక్తి దైవిక ఆశీర్వాదాలను తెస్తుందన్నారు. శివుడు ఆ మహర్షికి అమరత్వాన్ని ప్రసాదించిందని, అతని స్వచ్ఛమైన, అచంచలమైన భక్తి వల్లనే తప్ప ఏదైనా భౌతిక సాధన వల్ల కాదన్నారు. అతని కథ మన జీవితాల్లో విపరీతమైన భక్తిని పెంపొందించుకోవడానికి మనల్ని ప్రేరేపిస్తుందన్నారు. ఇది ఒక దేవత పట్ల భక్తి కావచ్చు, ఆధ్యాత్మిక మార్గం కావచ్చు లేదా ఉన్నత లక్ష్యం కావచ్చు. భక్తి నిజమై నది అయినప్పుడు, అది దైవిక కృపను ప్రేరేపిస్తుందన్నారు. దైవంతో ఆత్మ సంబంధం శాశ్వతమైనదని ఇది మనకు గుర్తు చేస్తుందన్నారు. ఈ ఆధ్యాత్మిక సత్యం హిందూ తత్వశాస్త్రం యొక్క ప్రాథమిక భాగం, ఇక్కడ జీవితం మరియు మరణం ఆత్మ యొక్క శాశ్వత ప్రయాణంలో దశలు.

**ధర్మం యొక్క అన్వేషణ**

మార్కండేయ మహర్షి మానవాళికి యుగాలకు అతీతమైన శాశ్వతమైన జ్ఞానాన్ని ఇచ్చాడన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ అనుముల మారుతి,బెల్లాపూర్ గ్రామ నాయకులు బస్వరాజ్ పాటిల్,ఆలయ కమిటీ బాధ్యులు నర్సింలు,అనంతరం, శ్రీనివాస్ బశెట్టి, సంగన్న, అంబదాస్,గోస్కె శ్రీనివాస్, ఆధ్యాత్మిక వేత్త రామకృష్ణ,జి ఎం ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు హర్షవర్ధన్ రెడ్డి, హన్మండ్లు తరుతరులు పాల్గొన్నారు.